TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 33

# తెలంగాణ క్యాపిటల్


నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శనివారం 11 మే 2024 | పేజీలు 5

# ఇక ప్రలోభాలు..


**నేటి సాయంత్రంతో ముగిసిన ప్రచారం**

**ఇక పంపకాల్లో బిజీ అయిన పార్టీలు**

**ఇప్పటికే చీరలు, నగదు చేరవేత**

**తనిఖీలు చేస్తున్నా ఆగని తాయిలాలు**

**అన్ని పార్టీలకూ ఈ రెండు రోజులే కీలకం**

**ఓటుకు 2వేలు పంచేందుకు ఓ అభ్యర్థి సిద్ధం..?**

**ఎలా అయినా గెలుపొందాలని రంగంలోకి..**

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

ఎట్టకేలకు లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక అన్ని పార్టీలకు ఈ రెండు రోజులే కీలకం కానున్నాయి. తాయిలాలతో ఓటర్లను ఆకట్టుకునేలా నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు డబ్బు, మద్యం, గృహ నిర్మాణ సామగ్రి వంటి వస్తువులు పంపిణీ చేసేందుకు రెడీ అయిపోయారు. ఎప్పుడూ మాట్లాడని వారు కూడా వరుసలు కలిపి మరీ ప్రచారంలో ఓటర్లను ఆకట్టుకున్నారు. అలాగే.. ఈ రెండు రోజులను కూడా ఎలాగైనా వినియోగించుకొని గెలుపుబావుటా ఎగురవేయాలని చూస్తున్నారు. అంతేకాదు.. ఓ పార్టీకి చెందిన అభ్యర్థి ఓటుకు రూ.2వేల వరకు ఇచ్చేందుకు సైతం రెడీ అయిపోయినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు సంబంధిత నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు, కింది స్థాయి కార్యకర్తలకు సైతం ముట్టినట్లుగా తెలుస్తోంది. ఓ వైపు పోలీసులు, అధికారులు నిర్వహించి నిత్యం లక్షల్లో డబ్బులను పట్టుకుంటున్నా.. ఇప్పటికే పంపిణీ చేసే డబ్బు చేరే చోటకు చేరినట్లుగా టాక్ నడుస్తోంది. ప్రచారం ముగిశాక ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారని సమాచారం.

మిగతా 2



# ‘హమ్ దో.. హమారే దో’..

ఈ విధానానికే నా ఓటు

కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే హమ్ చార్.. హమారే చాలీస్..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ ద్రోహి

కేసీఆర్ ద్రోహంపై కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు

మోడీ లేకుంటే దేశం పాకిస్తాన్‌లా మారేది..

కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

3



# ఇక ప్రలోభాలు



**నేటి సాయంత్రంతో ముగిసిన ప్రచారం**

**ఇక పంపకాల్లో బిజీ అయిన పార్టీలు**

**ఇప్పటికే చీరలు, నగదు చేరవేత**

**తనిఖీలు చేస్తున్నా ఆగని తాయిలాలు**

**అన్ని పార్టీలకూ ఈ రెండు రోజులే కీలకం**

**ఓటుకు 2వేలు పంచేందుకు ఓ అభ్యర్థి సిద్ధం..?**

**ఎలా అయినా గెలుపొందాలని రంగంలోకి..**

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

ఎట్టకేలకు లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక అన్ని పార్టీలకు ఈ రెండు రోజులే కీలకం కానున్నాయి. తాయిలాలతో ఓటర్లను ఆకట్టుకునేలా నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటా తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు డబ్బు, మద్యం, గృహ నిర్మాణ సామగ్రి వంటి వస్తువులు పంపిణీ చేసేందుకు రెడీ అయిపోయారు. ఎప్పుడూ మాట్లాడని వారు కూడా వరుసలు కలిపి మరీ ప్రచారంలో ఓటర్లను ఆకట్టుకున్నారు. అలాగే.. ఈ రెండు రోజులను కూడా ఎలాగైనా వినియోగించుకొని గెలుపుబావుటా ఎగురవేయాలని చూస్తున్నారు. అంతేకాదు.. ఓ పార్టీకి చెందిన అభ్యర్థి ఓటుకు రూ.2వేల వరకు ఇచ్చేందుకు సైతం రెడీ అయిపోయినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ డబ్బులు సంబంధిత నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు, కింది స్థాయి కార్యకర్తలకు సైతం ముట్టినట్లుగా తెలుస్తోంది. ఓ వైపు పోలీసులు, అధికారులు నిర్వహించి నిత్యం లక్షల్లో డబ్బులను పట్టుకుంటున్నా.. ఇప్పటికే పంపిణీ చేసే డబ్బు చేరే చోటకు చేరినట్లుగా టాక్ నడుస్తోంది. ప్రచారం ముగిశాక ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారని సమాచారం.

## మహిళా సంఘాలు.. ఉమ్మడి కుటుంబాలు..

ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు అన్ని గ్రామాలను చుట్టేశారు. ఓటర్లను ప్రత్యేకంగా ప్రసన్నం చేసుకోవడమే కాకుండా.. పరపతి సంఘాలు, కుల సంఘాలతోనూ సమావేశాలు నిర్వహించారు. తమకు సపోర్టు చేయాలంటూ పార్టీలకతీతంగా అభ్యర్థించారు. అయితే.. వీటికితోడు ఈ రెండు రోజులలో ముఖ్యంగా గ్రామైఖ్య సంఘాలను ఆయా పార్టీలు టార్గెట్ చేసినట్లుగా సమాచారం. మహిళా సంఘాలను మచ్చికచేసుకుంటే ఓట్లు ఆటోమెటిక్‌గా పడుతాయనేది వారి ఆలోచన. అందుకే.. ఈ రెండు రోజుల్లో వారికి చేర్చాల్సింది చేర్చితే ఓటు బ్యాంకు ఎటూ పోదని నమ్మకంతో ఉన్నారు. అందుకే.. గ్రూపు లీడర్లను సైతం ఇప్పటికే కలిసినట్లుగానూ ప్రచారం జరుగుతోంది. గ్రూపు లీడర్లు చెబితే సభ్యులు వినే అవకాశాలు ఉండడంతో.. వారి వివరాలు సేకరించే పనిలో పడినట్లుగా తెలుస్తోంది. మరోవైపు.. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాలపైనా పార్టీలు గురిపెట్టాయి. ఇప్పటికే దాదాపు ఉమ్మడి కుటుంబాలను కవర్ చేస్తూ ప్రచారం కొనసాగించారు. ఒక నాయకుడు వెళ్లిన తరువాత మరో పార్టీ నేత గ్రామాల్లో ప్రచారం తిరుగుతూ సందడి చేశారు. పోలింగ్‌కు రెండు రోజులే ఉండడంతో ఇక అంతా రహస్య ప్రచారమే కొనసాగనుంది. లోపాయికారీగా ఓటర్లను కలిసేందుకు ప్రణాళికలు రూపొందించారు.

## నేటి సాయంత్రం వైన్స్‌లు బంద్

శనివారం సాయంత్రం నుంచి జిల్లా వ్యాప్తంగా వైన్స్ షాపులకు సీల్ వేయనున్నారు. పోలింగ్ సమయం ముగిసే వరకు షాపులు బంద్ చేయనున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నాయకులు ముందస్తుగానే మద్యం నిల్వలను రహస్య స్థావరాలకు తరలించారు. మందుబాబులు కూడా అభ్యర్థులను వదలడం లేదు. సరిహద్దు మండలాలు.. వ్యవసాయ క్షేత్రాల్లో నిల్వలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే దాదాపుగా వైన్ షాపుల్లోనూ స్టాక్ ఖాళీ అయినట్లుగా తెలుస్తోంది. అటు లిక్కర్ డిపోల నుంచి సైతం భారీ ఎత్తున డంప్ చేయించినట్లుగా సమాచా రం. మందు, నగదు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## ఓటుకో రేటు!

కాగా.. ఇప్పటికే ప్రచారాన్ని పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఓట్లను కొనే పనిలో పడ్డారని సమాచారం. ఒక్కో దగ్గర రూ.500 ఇస్తుండగా.. పోటాపోటీగా ఉన్న చోట రూ.5,000 వరకూ ముట్టజెప్పేందుకు సిద్ధపడ్డారని తెలుస్తోంది. ఓ పార్టీకి చెందిన నాయకుడు అలా కాకుండా.. ప్రతీ ఓటుకు ఏకంగా రూ.2 వేలు ముట్టజెప్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. ఎలాగైనా ఎన్నికల్లో గెలిచేందుకు తాయిలాలకు దిగుతున్నట్లుగా తెలుస్తోంది. లోకల్ లీడర్లను వాడుకొని.. ఇంట్లో ఎన్ని ఓట్లుంటే అన్ని ఓట్లకు లెక్క కట్టి మరీ ఇచ్చేందుకు రెడీ అయిపోరని సమాచారం. మరోవైపు.. వలస ఓటర్లను రప్పించేందుకు ముందస్తు వ్యూహం పన్నుతున్నారు. సోమవారం ఉదయం 6.30 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు నేరుగా తీసుకొచ్చేందుకు ముందస్తుగానే ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే దారి ఖర్చులకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా నగదు పంపిస్తున్నారు.

## చీరలు.. క్రికెట్ కిట్లు..

ఏ ఎన్నికల్లో అయినా మహిళలు, యువత ఓటర్లు అభ్యర్థికి చాలా కీలకం. దాంతో అభ్యర్థులు ఇప్పుడు ఈ రెండు వర్గాలపై దృష్టి సారించారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. వారితోపాటు ఇటీవల యువ ఓటర్లు సైతం పెరిగారు. దాంతో అభ్యర్థులు ఇప్పుడు వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని సమాచారం. అందుకే.. మహిళలకు ఎంతో ఇష్టమైన చీరలు పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారని టాక్. అలాగే యువతను తమ వైపు తిప్పుకునేందుకు క్రికెట్ కిట్లు తెప్పించినట్లు తెలిసింది. గ్రామాల్లో యూత్ నంబర్లు సేకరించి వారికి కిట్లు అందించేందుకు రెడీ అయిపోయారు. మొత్తంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు ఈ ఎన్నికలను ఎవరికివారుగా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎలా అయినా గెలవాలనే లక్ష్యంతో తాయిలాలకు సిద్ధపడినట్లుగా చర్చ జరుగుతోంది. ఈ రెండు రోజులు పార్టీలు చేపట్టే పంపకాలకు పోలీసులు, అధికారులు ఎలా అడ్డుకట్ట వేస్తారో చూడాలి..!



# బెజ్జంకిలో బిజెపి నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

మండల కేంద్రమైన బెజ్జంకిలో శనివారం బిజెపి నేతల ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంతంలో పలువురు నాయకులు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని ప్రయాణికులను పలు వాణిజ్య, వ్యాపార సంస్థలలో కరీంనగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచుతూ, నమూనా బ్యాలెట్‌తో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి పట్టణ అధ్యక్షుడు సంఘ రవి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు వేముల శంకర్, దొమ్మాటి రాములు, శీలం వెంకటేశం, వెంకటేష్, మహిళ నాయకురాలు బండి పల్లి సునీత, ఎల్లం, అంజన్న, చిట్టి రామన్న, బుర్ర కిషన్, వడ్లూరి శ్రీనివాస్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# వినూత్న రీతిలో బీఆర్ఎస్ మహిళా నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

గుగ్గిళ్ళ గ్రామంలో బిఆర్ఎస్ మహిళా నేతల ప్రచారం పలువురిని ఆకట్టుకుంది. ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించడమే కాకుండా, ప్రధాన కూడళ్ళలో బతుకమ్మ పాటలతో, నినాదాలతో పలువురిని ఆకట్టుకున్నారు. గుర్తుల గుర్తుంచుకో, కారును గుర్తుంచుకో.. ఏ అన్న మంచోడు, వినోద్ అన్న మంచోడు... అంటూ నినాదాలు చేస్తూ చేసిన ప్రచారం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ గ్రామ బిఆర్ఎస్ మహిళా నేతలు దేవన బోయిన సత్యవ్వ, మానస, సౌజన్య, తార, తాటికొండ సుగుణ, మిట్టపల్లి సత్యలక్ష్మి, మేకల రజిత, ఎల్లవ్వతోపాటు నేతలు డి.పోచయ్య, సంతోష్, సురేందర్, నరేందర్, స్వామి, మేకల యాదగిరి, రమేష్, శ్రీనివాస్, కల్లూరి శ్రీనివాస్, నరేందర్, రామ్మోహన్, కవ్వ ప్రశాంత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ సంఘాల మద్దతు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:**

సిరిసిల్ల పట్టణంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల సీనియర్ నేత కత్తెర దేవదాస్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అంబేద్కర్ సంఘాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని తెలిపారు. బిజెపి వల్ల బడుగు, బలహీన వర్గాలకు ప్రమాదం పొంచి ఉందని, గడిచిన 10 సంవత్సరాలలో బిజెపి వల్ల చాలా చోట్ల దళితులపై దాడులు జరిగాయని అన్నారు. మొన్నటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా దళితులపై అనేక అకృత్యాలకు పాల్పడిందని తెలిపారు. నేదురు లక్ష్మణ్, తుంగ శివరాజ్, కొత్తపల్లి సుధాకర్, గడ్డం కిరణ్, ఆకునూరి బాలకిషన్, గొల్లపల్లి పర్శరాము, నిజామాబాద్ ప్రభాకర్, నీళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
www.telanganacapitalnews.com





# ‘హమ్ దో.. హమారే దో’..

**ఈ విధానానికే నా ఓటు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే హమ్ చార్.. హమారే చాలీస్ అంటరు**

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ ద్రోహి**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో దొరుకుతానని దేశ భద్రత డేటా సైతం ధ్వంసం**

**కేసీఆర్ ద్రోహంపై కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు**

**మోడీ లేకుంటే దేశం పాకిస్తాన్‌లా మారేది..**

**కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**నగరంలో పెద్ద ఎత్తున సాగిన బైక్ ర్యాలీ**

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)**

‘నేను.... ‘హమ్ దో.. హమారే దో’ విధానానికి ఓటేస్తా.. (మేమిద్దరం..మాకిద్దరనే కుటుంబ నియంత్రణ విధానానికి ఓటేస్త). కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే.. ‘హమ్ చార్.. హమారే చాలీస్’ (మేం నలుగురం...40 మంది పిల్లల్ని కంటాం అనే విధానం) విధానానికి ఓటేస్తరు’ అని కరీంనగర్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం నగరంలో వేలాది మంది యువతతో మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ బైపాస్ వద్దనున్న మానేరు స్కూలు నుండి రాంనగర్, గీతాభవన్, ప్రతిమ చౌరస్తా, కలెక్టరేట్, భగత్ నగర్, అంబేద్కర్ స్టేడియం, కట్టరాంపూర్, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, టవర్ సర్కిల్ మీదుగా కోర్టు చౌరస్తా వరకు మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో రాజాసింగ్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. ‘కేసీఆర్ దేశద్రోహి. ఫోన్ ట్యాపింగ్ కేసులో దొరికపోతారనే భయంతో ఇంటెలిజెన్స్ వద్దనున్న దేశ భద్రత డేటాను కూడా ధ్వంసం చేశారు. కేసీఆర్ లాంటి దేశద్రోహిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? దేశభద్రత డేటా, దేశద్రోహంపై కేంద్రానికి నివేదిక ఎందుకు పంపలేదు? రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంటే.. కేసీఆర్‌ను బొక్కలో వేసే వాళ్లం. కేసీఆర్ ఫాంహౌజ్‌లో గుసాయించి సర్జికల్ స్ట్రయిక్ చేసి దేశద్రోహులను ఏరి





పారేసేవాళ్లం’ అని అన్నారు. ‘కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో ముస్లిం జనాభా 43 శాతం పెరిగింది. హిందువుల జనాభా 8 శాతం తగ్గింది. మోదీ లేకపోతే భారత్ మరో పాకిస్తాన్‌లా మారేది. కొన్ని ఇస్లాం సంస్థలు భారత్‌ను ఇస్లామిక్ దేశంగా చేసే కుట్ర చేస్తున్నయని, సర్జికల్ స్ట్రయిక్ జరిగిందనడానికి ఆధారాలేంటని రేవంత్ రెడ్డి జవాన్లను అవమానిస్తున్నడని అన్నారు. ‘రేవంతన్నా... సరిహద్దుకు తీసుకుపోతా రా... సర్టికల్ స్ట్రయిక్స్ ఎట్లా చేసారో జవాన్లే నీకు రుచి చూపిస్తరు. మోదీ లేని భారత్‌ను ఊహించుకోలేమని హీరో అని నువ్వే మోదీని పొగిడిన సంగతి మర్చిపోయినవా రేవంతన్న. సౌతిండియన్లు ఆఫ్రికన్లలాగా ఉంటామని(శ్యాంపిట్రోడాను ఉద్దేశించి) కాంగ్రెసోళ్లు అవమానిస్తుంటే ఊరుకుందామా?. కాంగ్రెస్ గెలిస్తే ప్రజలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్లో 60 శాతం వాటాను స్వాధీనం చేసుకునే కుట్ర చేస్తున్నరు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేయండి’ అని పిలుపునిచ్చారు. ‘నన్ను ఓడించేందుకు ఏబీసీ(అసద్, బీఆర్ఎస్, కాంగ్రెస్) గ్యాంగ్ ఒక్కటైనయ్. ముస్లింలంతా ఒక్కటై నన్ను ఓడించాలని కేసీఆర్ పిలుపునిస్తున్నడు. మీరే నా ధైర్యం.. మీరే నా ఆశ... మీరే నా శ్వాస...నా పోరాటానికి అండ దండ మీరే. హిందూ బంధువులారా... కరీంనగర్‌కు తరలివచ్చి నన్ను గెలిపించి మీ దమ్మేందో ఏబీసీ చూపించండి’ అన్న అన్నారు. ఎన్ని పార్టీలు ఎంత ప్రచారం చేసినా ప్రజలంతా కోరుకునేది మోదీనేనని అన్నారు. బండి సంజయ్ మళ్లీ ఎంపీ కావాలని కోరుకుంటున్నారని, వాళ్లందరికీ తన పాదాభివందనం అని చెప్పారు. కరీంనగర్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎన్నడైనా ప్రజలను కలిశారా? కరీంనగర్ ప్రజల పక్షాన పోరాటాలు చేశారా? కనీసం కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారా?’ అని ప్రశ్నించారు. ప్రజలకు కష్టాలొస్తే అర్ధరాత్రి కూడా పోయి అండగా నిలిచిన. కలెక్టరేట్ వద్ద ధర్నా చేశానని, ఇండియా గెలిస్తే పాకిస్తాన్ జెండాలతో తిరుగుతుంటే.. ఆ లుచ్చా నాకొడుకులను ఉచ్చపోయించినమని, మీకోసం జైలుకు పోయానని, రైతులకు అండగా నిలిచానని, ఆర్టీసీ కార్మికుల కోసం కొట్లాడానని, ఉద్యోగులు, నిరుద్యోగుల కోసం జైలుకు పోయానని అన్నారు. ‘మీరు తయారు చేసిన బండి సంజయ్‌కు అన్యాయం చేయకండి. మాలాంటి ధర్మ రక్షకులకు, ఉద్యమాలు చేసే వాళ్లకు మీరు అండగా నిలవకపోతే... ధర్మం కోసం పాటుపడే వాళ్లు వెనకడుగు వేస్తారు. ప్రజల కోసం పోరాడే వాళ్లు వెనుకంజ వేస్తారు’ అని అన్నారు

**సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందే..**

బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. బండి సంజయన్నను బంపర్ మెజారిటీతో గెలిపించాల్సిందేనని పిలుపునిచ్చారు. ‘కేసీఆర్ లాంటోడు తురకోళ్ల ముందు నిలబడి ఏమంటడు.. బండి సంజయ్ గలీజోడట. లిక్కర్ దందా చేసిన నీ బిడ్డను జైలుకు పంపినందుకు బండి సంజయ్ గలీజోడైండా? కేటీఆర్... నువ్వొక నాస్తిడివి. నీకు శ్రీరాం గురించి ఏం తెలుసు? నీకు ముస్లిం ఓట్లే కావాలా?... హిందువుల ఓట్లు వద్దా? గతంలో మీ అయ్య హిందుగాళ్లు.. బొందుగాళ్లంటే.. సంజయన్న ఏం చేసిండ్ మీకు తెలుసా? ఇది భారత దేశ ఎన్నికలివి. దేశ ప్రధానిని ఎవరిని చేయాలో జరిగే ఎన్నికలివి. రాహుల్ పప్పును ప్రధానిని చేయగలమా?’ అని అన్నారు. ‘పాకిస్తాన్‌లోని ఓ మంత్రి అంటాడు... భారత్‌లో ఎవరు గెలిచినా ఫరవాలేదు. రాహుల్ గెలిచినా ఓకే.. కానీ మోదీ గెలవకూడదట. ఆయన ప్రధాని కాకూడదట. తీవ్రవాదుల అడ్డా పాకిస్తాన్’ అని అన్నారు. భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడానికి కాంగ్రెస్ కూటమి పార్టీలు కుట్ర చేస్తున్నయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ‘మా బామ్మర్దులు ఒవైసీలు.. అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. వాళ్లు మానసిక రోగంతో బాధపడుతున్నరు. వాళ్లను మెంటల్ ఆసుపత్రిలో చేర్చాలి. 15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతామంటున్నారు’ అని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని, బీజేపీ అధికారంలోకి రాంగనే ఒవైసీ బామ్మర్దులను యాడికి పంపిస్తమో మీరే చూస్తరని అన్నారు.

# పైకి జై శ్రీరామ్.. లోపల రిజర్వేషన్లకు రాం రాం

**మతం, విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం**

**ఎంపీ అభ్యర్థి గెలుపునకు కలిసికట్టుగా పనిచేశాం**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పైకి జై శ్రీరామ్.. లో లోపల రిజర్వేషన్లకు రాం రాం అని బీజేపీ అంటోందని, మతం, విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని బండి సంజయ్ చూస్తున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. శనివారం ఆయన డీసీసీ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్, హుస్నాబాద్ కాంగ్రెస్ నేత బొమ్మ శ్రీరాం చక్రవర్తితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. యావత్ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఓటు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, నియంతృత్వ ధోరణికి చరమగీతం పాడాలన్నారు. 5 నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేసి చూపిస్తోందని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగియగానే రేషన్ కార్డులు అందజేస్తమని, నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని, ఇప్పుడున్న పెన్షన్లు 4,000లకు పెంచుతామని భరోసా ఇచ్చారు. ఆగష్టు నెలలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. భారతదేశం నా మాతృ భూమి భారతీయులందరూ నా సహోదరులు అనే మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా కృషి చేస్తున్నామని, తాను, కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి.. నామినేషన్ మొదలైనప్పటి నుండి నేతలంతా ఐక్యంగా పని చేశామని చెప్పారు. ఆలస్యంగా టికెట్ వచ్చినప్పటికీ నియోజకవర్గ కార్యక్రమాలు, మండల స్థాయిలో ఉధృతంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో తాము గెలిచిన నలుగురం ఎమ్మెల్యేలకు తోడుగా పార్లమెంట్ సభ్యుడిని గెలిపించండని కోరారు. బండి సంజయ్, వినోద్ కుమార్ ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గ్రాఫ్ పడిపోయిందని, కాంగ్రెస్ వస్తే ముస్లింలకు పంపిణీ చేస్తుందని, ఆస్తులు పంచుతుందని, పుస్తెలు గుంజుకుంటున్నారని, అర్బన్ నక్సలిజం వస్తుందని మోడీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.



# బీఆర్ఎస్ వల్లే అభివృద్ధి

**బెజ్జంకి జెడ్పీటీసీ కవిత**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:**

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలను అదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్లమెంట్ ఎన్నికలలో బోయినిపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని బెజ్జంకి జెడ్పీటీసీ కనగండ్ల కవిత ఓటర్లను అభ్యర్థించారు. జెడ్పీటీసీ శనివారం బెజ్జంకి మండలంలోని దాచరం గ్రామంలో ఇంటిఇంటా బీఆర్ఎస్ నేతలతో కలిసి తిరుగుతూ ఓటు ఎలా వేయాలో మోడల్ ఈవీఎంతో అవగాహన కల్పించారు. ఈ సంద్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని, మహిళలు తాగు నీటి కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, పోతున్నదో రైతులకు తెలియటం లేదన్నారు. దాచరం గ్రామ శివారులో గల 124 సర్వే నంబర్లో భూమిని పరిశ్రమలకు ఇవ్వకుండా పోరాటం చేస్తామని, ఎవరి భూములు వారికే అని చెప్పి గత ఎన్నికలలో ఓట్లు వేయించుకున్న నాయకులు కానరావడం లేదని, అలాంటి వారికి ఓట్లు వేయకండి , అని కోరారు. కులాలు మతాల పేరుతో బిజెపి ప్రభుత్వం యువతను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుంది అని, ఆ పార్టీని యువత విశ్వసించడం లేదని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇప్పటికైనా ఆలోచించి మన కోసం పార్లమెంట్లో మాట్లాడి నిధుల కోసం పోరాటం చేసే వ్యక్తి వినోద్ కుమార్ అని, ఆయనకు ఓటు వేసి గెలిపించుకునే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల ఐలయ్య, దీటి రాజు , కనగండ్ల తిరుపతి, గుజ్జుల రామారావు, అమరగొండ రాజు, ఘనపురం తిరుపతి ,పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకిలోని ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో 2024–25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కోరే అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో మొత్తం 160 సీట్లు ఉన్నాయని, ఇంటర్ ఎంపీసీలో 40 సీట్లు, బైపిసిలో 40, సీఈసీలో 40, ఎంపిసి 40 సీట్లు, ఉన్నాయని పేర్కొన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, బస్సు సౌకర్యం, విద్యార్థినులకు హాస్టల్ వసతి ఉంటుందని తెలిపారు. స్టడీ సర్టిఫికెట్స్, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపినారు. మరిన్ని వివరాలకు 9493110622, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే వారు 96766 36636 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# బీడీ కంపెనీలో ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:**



బీడీ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న లక్షలాది మంది కార్మికుల ఉపాధిని దెబ్బతీసిన కేంద్ర ప్రభుత్వానికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై 18శాతం జీఎస్టీ విధించడం జరిగిందని అన్నారు. బీడీ కట్టలపై 85 శాతం పుర్రె, అస్థిపంజరం, ఎముకలు డెంజార్ మార్క్ లాంటి బొమ్మలు ముద్రించాలని నానా నిబంధనలు పెట్టడం వల్ల కేవలం నెలలో 10 రోజులలోపే పనినడుస్తోందని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి పట్టణాల వరకు పెద్ద సంఖ్యలో ఈ పరిశ్రమపై ఆధారపడి బ్రతుకుతున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీడి కార్మికులను ఆదుకోవాలని, ఉన్న కార్మికులకు జీవనభృతి ఇవ్వాలని మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గారు బీడీ కార్మికులను గుర్తించి 2016 రూపాయల జీవనభృతి కల్పించడం జరిగిందని అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీడి కార్మికులందరూ బీజేపీ కాంగ్రెస్ పార్టీలకు బుద్ధిచెప్పి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో వినోద్ కుమార్ ని గెలిపించాలని కోరారు.

# కార్పొరేట్ పార్టీని తెలంగాణలో అడుగుపెట్టనీయం

**సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు**

**పైడిపెల్లి రాజు పిలుపు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**



మతతత్వ శక్తులు దానికి పరోక్షంగా సహకరించే వ్యక్తులు కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేవని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు బత్తిని చంద్రయ్యగౌడ్ అన్నారు. శనివారం సిపిఐ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో10వ డివిజన్‌లోని హనుమాన్ నగర్, కోతిరాంపూర్, తిరుమల నగర్‌లో విస్తృత ప్రచారం చేశారు. సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థిగా కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేస్తున్న వెలిచాలరాజేందర్ రావు గెలుపుకై సీపీఐ, కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలను మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, పదేళ్ల మోడీపాలన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందని అన్నారు. కులాలు, మతాలమధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. మతతత్వ కార్పొరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రజల ఆయుధమని, అలాంటి ఆయుధాన్ని ముట్టుకుంటే బీజేపీ మాడి మాసైపోతుందని, పేద వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహకరించిన టిఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని 20 సంవత్సరాల దేశ అభివృద్ధిని వెనక్కి నెట్టారని ఆరోపించారు. మోడీ నిరంకశ పాలనపై చైతన్య పరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, మంజుల, మమత, శ్రీనివాస్ రెడ్డి, హరి, కవిత, రజిత, జ్యోతి, శారద, సావిత్రి, పద్మ, లత తది తరులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

# సజావుగా ఎన్నికల నిర్వహణ..

## పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం.. పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ పూర్తి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

మే 13న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పార్లమెంట్ పరిధిలోని హుస్నాబాద్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల వారీగా పోలింగ్ అధికారుల థర్డ్ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా పర్యవేక్షించారు. రాండమైజేషన్ ప్రక్రియ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాల వారీగా పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను పోలింగ్ స్టేషన్లకు కేటాయించామని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి 395 పోలింగ్ స్టేషన్లకు 1804 మంది, చొప్పదండిలో 327 పోలింగ్ స్టేషన్లకు 1528 మంది, మానకొండూర్ లో 316 పోలింగ్ స్టేషన్లకు 1472 మంది, హుజురాబాద్ లో 305 పోలింగ్ స్టేషన్లకు 1404 మంది పీఓలు, ఏపీవోలు, ఓపివోలను అలాట్ చేశామని తెలిపారు. అలాగే సిరిసిల్లలో 287 పోలింగ్ స్టేషన్లకు 1376 మంది, వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి 260 పోలింగ్ స్టేషన్లకు 1232 మంది పీవోలు, ఏపీవోలు, ఓపీఓలను కేటాయించామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం ఆరు నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 8816 మంది పీఓలు ఏపీవోలు, ఓపీవోలు విధులు నిర్వర్తించనున్నారని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, సిపిఓ కొమురయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.






## తంగళ్లపల్లిలో బీఆర్ఎస్ నేతల ప్రచారం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కోహెడ (బెజ్జంకి)**

సిద్ధిపేట జిల్లా కోహెడ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో ఉపాధి హామీ మహిళలకు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. కోహెడ మండల కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు కలకుంట్ల రజితరావు, కోహెడ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అయిలేని కిషన్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండిపెల్లి నారాయణ గౌడ్, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు బోయినీ సంపత్, ఉపాధ్యక్షుడు పులి రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాడిచర్ల సంపత్ కుమార్, సీనియర్ నాయకులు పాము శ్రీకాంత్, బుర్ర రవి, యటేల్లి రాజు, పిల్లి కనకయ్య, శిగిరి కొమురయ్య, కొత్తురి సదానందం, ఎరవెల్లి ఎల్లయ్య, ముత్త ప్రవీణ్, గడ్డం ఆంజనేయులు, మహమ్మద్ అబ్దుల్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:**

కమిషనరేట్ వ్యాప్తంగా 2,500 పోలీస్ ఫోర్స్ (2,000 స్థానికులు, 400 కేంద్ర బలగాలు, 100 మంది తెలంగాణ స్పెషల్ పోలీసులను) వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫెరెన్స్ హాలులో ఎన్నికలకు కేటాయించిన పోలీస్ అధికారులతోపాటు, కేంద్ర బలగాల అధికారులుతో శనివారం సమావేశం నిర్వహించారు. మే 13వ తేదీన నిర్వహించబోయే లోకసభ ఎన్నికలకు పూర్తిస్థాయిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా సిబ్బంది కేటాయించామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతోపాటు, కేంద్ర పారామిలిటరీ బలగాలను కేటాయించామన్నారు. ఎన్నికలకు ముందు నాడే ఆదివారం రోజున ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రిని, ఈవీఎంలను స్వీకరించిన తరువాత వాటికి భద్రతగా వారితోపాటు, కేటాయించబడిన పోలింగ్ లొకేషన్, కేంద్రాన్ని తెలుసుకుని వారి వెంటే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఉదయం 6 గంటలకే విధులకు హాజరై సంసిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే వెంటనే నివారించేందుకు రూట్ ఆఫీసర్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేనిదే ఎట్టిపరిస్థితుల్లో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లరాదని, వారు పిలిస్తేనే వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ తో పాటు కేంద్ర బలగాల అధికారులు, స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:**

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని, అందుకు ప్రజలందరూ సహకరించాలని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం ఇల్లంతకుంటతో పాటు జవహర్ పేట్ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎస్ఐ రాజుగౌడ్, సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## ముందస్తు మదర్స్ డే వేడుకలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్ టౌన్:**

అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఎ వారి ఆధ్వర్యంలో ముందస్తు మదర్స్ డే వేడుకలను స్థానిక కొతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళ సభ్యులను మదర్స్ డే సందర్భంగా సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 137/ఎ జిల్లా గవర్నర్ చెర్మాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ బోర్డు మెంబర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఈద కుమారస్వామి, పాస్ట్ డిస్టిక్ గవర్నర్ గాలిపెల్లి నాగేశ్వరరావు , వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్-1 శ్రీనివాస్ గాంధీ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ -2మహేష్ , సాగర్ రెడ్డి, శ్యామ్ పులాల తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ కనిపించే దేవత అమ్మా అని ,అమ్మ ప్రేమ, అనురాగం వెలకట్టలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మాతృమూర్తులను గౌరవించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని వారు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.




తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992